ఈనాటి

PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily

https://www.eenaatitelugodu.com

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +



మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...


బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 39 | శుక్రవారం 7 నవంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

# విజన్ యూనిట్‌గా సేవలు





- సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన
- సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు
- డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు
- డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి
- శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి
- డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం సమీక్ష

**అమరావతి, నవంబర్ 6 :**

సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలోఉంటున్నాయి. ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పికాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం.ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మిగతా 2లో

# క్రెడిట్ చోర్

- మంచి చేయకపోగా చెడు చేస్తున్న సిఎం..
- కల్మషం లేని రాజకీయం విద్యార్థి దశ నుంచే...
- సింగపూర్ నుంచి కేబుల్ తీసుకు రావడంలో వైసీపీదే కీలక పాత్ర..
- గూగుల్... క్రెడిట్ చోరీ చేసిన చంద్రబాబు
- మెడికల్ సీట్లు వద్దని లేఖ రాసిన వ్యక్తి..
- విద్యార్థి విభాగం సమావేశంలో జగన్..



**తాడేపల్లి, నవంబర్ 6 :**

గూగుల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేశాడని ఆరోపించారు వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్. మెడికల్ కాలేజీల విషయంలో చంద్రబాబు మంచి చేయకపోగా.. చెడు చేస్తున్నారని అన్నారు. అలాగే, సమాజంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలని సూచించారు.వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ గురువారం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలపై వైఎస్ జగన్ చర్చించారు. అనంతరం వారితో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'కల్మషం లేని రాజకీయ వ్యవస్థ మీ దగ్గర నుంచే ప్రారంభం అవుతుందన్నారు. మంచి రాజకీయాలకు బీజం విద్యార్థి దశలోనే పడుతుందన్నారు. భావి తరానికి మీరంతా దిక్సూచీగా వుండాలన్నారు. రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలన్నారు. పలానా వాడు మన రాజకీయ నాయకుడు అని కాలర్ ఎగరేసేకునేలా మనం ఉండాలన్నారు. మనలో ఆ గుణాలను, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.. ఈ రాష్ట్రం బాగుండాలని మనమంతా (మిగతా 2లో)

# ట్రంప్ సీరియస్

- మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్
- ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరిక

**న్యూయార్క్, నవంబర్ 6 :**

న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ విజయం సాధించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఎందుకంటే మమ్దానీ ఓటమికి శయశక్తుల కృషి చేశారు. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ విజయం సాధించాడు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం (మిగతా 2లో)

# 60.13 శాతం పోలింగ్

- బీహార్ తొలివిడతలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి

**పాట్నా, నవంబర్ 6 :**

దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో (మిగతా 2లో)

# ప్రాణం తీసిన బీడి

- మంటలు అంటుకుని వ్యక్తి దుర్మరణం

**నిర్మల్ , నవంబర్ 6 :**



ఓ వృద్ధుడి ప్రాణాలను బీడీ బలి తీసుకుంది. మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఈ దారుణ ఘటన నిర్మల్ జిల్లాలోని దండేపల్లి మండ పరిధిలోని తళ్లపేట గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తళ్లపేట గ్రామానికి చెందిన నాగయ్య(55) తన భార్య, కుమారుడు, కోడలితో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే బుధవారం రాత్రి తన గదిలో నాగయ్య ఒంటరిగా నిద్రించాడు. బీడీ తాగే అలవాటు ఉండడంతో.. అర్ధరాత్రి వేళ వెలిగించాడు. దాన్ని ఆర్పేయకుండానే నిద్రలోకి జారుకున్నాడు. మంటలు మంచానికి అంటుకున్నాయి. దీంతో క్షణాల్లోనే బెడ్‌షీట్లకు మంటలు వ్యాపించి, నాగయ్య సజీవ దహనమయ్యాడు. కాలిన వాసన రావడంతో కుమారుడు, కోడలికి మెలకువ వచ్చింది. అప్పటికే మంటల్లో కాలిపోయిన నాగయ్యను బయటకు లాగారు. కానీ అప్పటికే ప్రాణాలొదిలాడు. మృతుడి భార్య రాణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# పత్తి రైతులను ఆదుకోండి

- కొనుగోళ్లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి..
- కేంద్రమంత్రికి లేఖ రాసిన అచ్చన్నాయుడు...



**అమరావతి, నవంబర్ 6 :**

రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ, ఆధార్ ఆధారిత ।-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌ను రాష్ట్ర అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను (మిగతా 2లో)

# గంజాయి రహిత ఏపి

- ఈగిల్‌దాడులతో మారుతున్న పరిస్థితులు
- డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం..
- పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్ జగన్ అనుచరుడు
- వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత..



**అమరావతి, నవంబర్ 6 :**

ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కులేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ (మిగతా 2లో)

# సంతకాలు ఢిల్లీకి

- ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ
- సేకరించిన సంతకాల దస్త్రాలను ఢిల్లీకి రవాణా
- జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల



**విజయవాడ, నవంబర్ 6 :**

బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. (మిగతా 2లో)

# గడ్డుకాలం



- తాడిపత్రిలో స్థంభించిన నాపరాయి పరిశ్రమలు
- రాయల్టీ పెంచడంతో ఆగిన ముడిసరుకు రవాణా
- ఉపాధి కోల్పోయిన కూలీలు

**టి.సి. షాషావలి, తాడిపత్రి..**

అనంతపురం జిల్లాలోని తాడిపత్రి అంటే అందరికీ గుర్తొచ్చేది ఫ్యాక్షన్ అనుకుంటారు.. అయితే వేల మందికి ఉపాధినిచ్చే నాపరాయి పరిశ్రమలు కూడా గుర్తొస్తాయి. కేవలం తాడిపత్రి ప్రాంత వాసులే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వచ్చి నాపరాయి పరిశ్రమల ద్వారా ఉపాధి పొందుతున్నా వారెందరో.. అయితే నాపరాయి పరిశ్రమలకు గడ్డుకాలం ఎదురయ్యింది. సుమారు 500ల పరిశ్రమలు నేడు మూత పడ్డాయి.. కూటమి ప్రభుత్వం రాయల్టీని ప్రైవేటు వారికి అప్పజెప్పడంతో ముడిసరుకు రవాణా జరిగే కర్నూలు జిల్లాలోని గనులు మూతపడటంతో తాడిపత్రికి ముడిసరుకు రావడం కష్టంగా మారి నాపరాయి పరిశ్రమలు మూత పడుతున్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం గనుల నుంచి తీసుకునే సుంకాలను కేవలం ఆదాయ వనరుగా మాత్రమే చూడకుండా రాయల్టీ వల్ల గనులు మూత పడితే వాటి ఆధారిత పరిశ్రమలు మూతపడే అవకాశం వుంది. దీంతో వేల కుంటుంబాలు ఉపాధిని కోల్పోవాల్సి వస్తుందన్న ఆలోచనతో రాయల్టీ విషయంలో పట్టు విడుపు వుంటే మళ్లీ తాడిపత్రిలో నాపరాతి పరిశ్రమలు ఊపిరి పోసుకునే అవకాశం వుంది... ఈ నేపథ్యంలో ప్రభుత్వం రాయల్టీపై పునరాలోచించాల్సిన అవసరం ఎంతైనా వుంది..

2లో

# విజన్ యూనిట్‌గా సేవలు... సీఎం సమీక్ష

(మొదటి పేజి (తరువాయి)

మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ÷్ఞల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం



తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

# క్రెడిట్ చోర్... విద్యార్థి విభాగం సమావేశంలో జగన్

(మొదటి పేజి (తరువాయి)

కోరుకుంటున్నాం. ఉద్యోగాలు సంపాదించుకునే పరిస్థితిలోకి ప్రతి విద్యార్థీ వెళ్లాల్సిన అవసరం ఉంది. కాని, ఆ పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయా?.

**6,200 కోట్లు బకాయిలు..**

మనకు పోటీ ఇతర రాష్ట్రాలతో కాదు, మన పోటీ ప్రపంచంతోనే. ఎడెక్స్ ఉచితంగా ఆన్లైన్ కోర్సులు ఇప్పించాం. ప్రపంచంలో అత్యుత్తమ యూనివర్శిటీలకు చెందిన కోర్సులు అందుబాటులోకి ఇచ్చాం. ఆయా యూనివర్శిటీలు సర్టిఫికెట్లు ఇచ్చేలా చేశాం. డిగ్రీల్లో కొత్త కోర్సులు తీసుకు వచ్చాం. మనం రాక ముందు 257 కాలేజీలకు మాత్రమే నాక్ రిజిస్ట్రేషన్ ఉంటే 2024 నాటికి 432కి పెరిగాయి. పూర్తి ఫీజు రియింబర్స్మెంట్ తీసుకు వచ్చాంది వైఎస్సార్సీపీ ప్రభుత్వమే. కేవలం విద్యాదీవెన అనే ఒకే ఒక పథకం కింద రూ.12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.20వేలు ఇచ్చాం. చదువుల కోసం అప్పులు పాలు కాకుండా చూశాం. కాని, ఇవాళ అన్నింటినీ ధ్వంసం చేస్తున్నారు. పిల్లలు చదవకూడదు అనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. ఏడు త్రైమాసికాల నుంచి ఫీజు రియింబర్స్మెంట్ పెండింగ్లో పెట్టారు. ఫీజు రియిబంర్స్మెంట్లో రూ.4,200 కోట్లు పెండింగ్ ఉంది. వసతి దీవెన కింద రూ.2,200 కోట్లు పెండింగ్. మొత్తంగా రూ.6,200 కోట్లు బకాయి పెట్టారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు అప్పులు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం నాయకత్వం తీసుకోవాలి.

**చంద్రబాబు చేసిందేంటి?.**

గూగుల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేశాడు. అసలు చంద్రబాబు చేసింది ఏముంది?. సింగపూర్ నుంచి కేబుల్ తీసుకురావడానికి అంకురార్పణ చేసింది వైఎస్సార్సీపీ. అదానీ-గూగుల్కు 2022లో నోయిడా డేటా సెంటర్ అగ్రిమెంట్ ఉంది. మనం ఇక్కడ కూడా భూములు ఇచ్చాం, అన్ని ఏర్పాట్లూ జరిగాయి. ఆరోజు అడుగులు వేశాం కాబట్టి ఇప్పుడు గూగుల్ వస్తోంది. మూలపేట ప్రారంభించి మనం కట్టుకుంటూ వెళ్లాం కాబట్టి ఇప్పుడు మూలపేట పోర్టు జరుగుతోంది. భోగాపురం ఎయిర్పోర్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చి మనం శరవేగంగా నిర్మాణాలు చేశాం.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చంద్రబాబు చేస్తున్న అత్యంత దరిద్రపు పని. మంచి చేయకపోగా, చెడు చేస్తున్నాడు. 2019 వరకూ ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 12. అప్పటికి చంద్రబాబు ఒక్కటి కూడా తేలేదు. ఐదేళ్లలో కోవిడ్ రెండేళ్లు తీసేస్తే, మూడేళ్లలో 17 మెడికల్ కాలేజీలు తీసుకు వచ్చాం. ప్రతి జిల్లాకో గవర్నమెంటు మెడికల్ కాలేజీ తీసుకు వచ్చాం. 17 కొత్త మెడికల్ కాలేజీల వల్ల 2,550 సీట్లు అందుబాటులోకి వస్తాయి. సగం సీట్లు ఉచితం, మిగిలిన సీట్లు తక్కువ రేటుకే అందుబాటులోకి వస్తాయి. మన పిల్లలు ఇక్కడే డాక్టర్లు అయ్యే అవకాశం ఉంటుంది. మెడికల్ కాలేజీలు సీట్లు ప్రారంభం అయ్యాయి. పాడేరు కూడా ఎన్నికల తర్వాత ప్రారంభం అయ్యింది. 800 సీట్లు అందుబాటులోకి వచ్చాయి.

**సీట్లు వద్దని లేఖ రాసిన వ్యక్తి చంద్రబాబు..**

పులివెందుల కాలేజీకి 50 సీట్లు కేంద్రం ఇస్తే.. వద్దంటూ చంద్రబాబు లెటర్ రాశాడు. మిగిలిన 10 కాలేజీలకు రూ.5వేల కోట్లు పెడితే చాలు. ఏడాదికి రూ.వేయి కోట్లు పెట్టినా చాలు. కాని, చంద్రబాబుకు మనసు రాదు. ఆయన పెట్టకపోయినా పర్వాలేదు, అలా వదిలేస్తే మేం వచ్చాక కట్టుకుంటాం. స్కాములు చేస్తూ అమ్మేస్తున్నాడు. ఇలాంటి వాటిపై ప్రశ్నలు వేసి, నిలదీసే బాధ్యత మీది. రాష్ట్రంలో కోటి సంతకాల కార్యక్రమం జరుగుతోంది.



మీరంతా చురుగ్గా పాల్గొనాలి. గ్రామస్థాయిలో కూడా విద్యార్థి విభాగం, యూత్ విభాగం రావాలి. మీ చేతుల్లోనే భవిష్యత్తు ఉంది. మీరు ఎవర్ని డిసైడ్ చేస్తే.. ఆ ప్రభుత్వం వస్తుంది. విద్యార్థి, యువకులకు ఉన్న శక్తి అది. తటస్థులను, భావసారూప్యత ఉన్న వ్యక్తులను కూడా కలుపుకోవాలి. అసెంబ్లీ కేంద్రాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీలు 11 నుంచి 12వ తేదీకి మార్పు జరిగింది. డిసెంబర్లో ఫీజు రియింబర్స్మెంట్పై ఆందోళనలు ఉంటాయి. అంతవరకూ చంద్రబాబుకు సమయం ఇద్దాం అని సూచించారు.

# ట్రంప్ సీరియస్



(మొదటి పేజి (తరువాయి)

ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ ఛైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుందని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బ్జడెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.



# 60.13 శాతం పోలింగ్



(మొదటి పేజి (తరువాయి)

పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# పత్తి రైతుల్ని ఆదుకోండి

(మొదటి పేజి (తరువాయి)

ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

# గంజాయి రహిత ఏపి

(మొదటి పేజి (తరువాయి)

జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు. ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# ఢిల్లీకి సంతకాలు

(మొదటి పేజి (తరువాయి)

అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటర్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

# ఏపి లో నేడు వర్షాలు



**అమరావతి, నవంబర్ 6 :**

ద్రోణి ప్రభావంతో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఓ ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దాని కారణంగా ఏపీలోని పలు జిల్లాల్లో ఈ రోజు(గురువారం) వర్షాలు పడతాయని వెల్లడించింది. కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది.

# తాడిపత్రిలో నాపరాయి పరిశ్రమలకు గడ్డుకాలం

(మొదటి పేజి (తరువాయి)

గత నాలుగైదు సంవత్సరాల నుంచి నాపరాయి పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో పడింది. మూలిగే నక్కపై తాటి పండు పడట్టు ప్రస్తుతం రాయల్టీ ప్రైవేటు పరం చేయడంతో, సరిహద్దు ప్రాంతమైన కర్నూలు జిల్లాలో నాప రాయి గనులు మూత పడటంతో, తాడిపత్రికి ముడి సరుకు సరఫరా కావడంలేదు. గతంలో తాడిపత్రి ప్రాంతంలో సుమారుగా 1100 ఫ్యాక్టరీలు ఉండగా, నేడు దాదాపు 600 ఫ్యాక్టరీలు మాత్రమే మనుగడలో ఉన్నాయి. కూటమి ప్రభుత్వం రాయల్టీని ప్రవైట్ పరం చేయడంతో, నాపరాయి రవాణా ఖర్చులు విరితంగా పెరిగిపోయాయి. మన రాష్ట్రంలో ఈ నాపరాయి పరిశ్రమకు ప్రభుత్వం ఎలాంటి రాయితీలు ఇవ్వడంలేదు. ఇతర రాష్ట్రాలలో నాపరాయి, మార్బుల్ పరిశ్రమలకు సబ్సిడీ ఇవ్వడంతో పోటీతత్వం పెరిగింది. ప్రస్తుతం రాయల్టీ వసూలు చేసే విషయం ప్రశార్థకంగా మారింది. కూటమి ప్రభుత్వం రాయల్టీ వసు లు చేసుకోవడం ప్రైవేట్ పరం చేయడంతో నాపరాయి గనుల యజమానులు పూర్తిగా 30 రోజుల నుంచి గనుల నుంచి నాపరాయి రవాణా చేయకుండా నిలిపివేశారు.ప్రస్తుతం నాపరాయి పరిశ్రమలకు, నాపరాయి గనుల నుంచి ముడి సరుకు రవాణా కాకపోవడంతో తాడిపత్రిలోని 600 నాపరాయి పరిశ్రమలు నిలిచిపోయాయి. తాడిపత్రిలో సుమారుగా 20 సంవత్సరాల నుంచి 30,000 మంది కార్మికులు ఈ నాపరాయి పరిశ్రమపై ప్రత్య క్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్నారు. దాదాపు 30 రోజుల నుండి నాపరాయి పరి శ్రమలు స్తంభించడంతో కార్మికులు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీని ఆదాయ వనరులుగా భావించ కుండా, 1000 కుటుంబాలకు జీనోపాధి కలిగించాలని కార్మికులు కోరుతున్నారు. ఇతర దేశాలు, ఇతర రాష్ట్రలకు పోయి అక్కడి పరిశ్రమలు తీసుకు వస్తామని మన ప్రభుత్వ నేతలు ప్రకటనలు చేస్తున్నారని, మన రాష్ట్రంలోని నాపరాయి పరిశ్రమలకు ఆదు కొని, కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన అవ సరం ఎంతైనాఉంది. రాష్ట్ర ప్రభుత్వం రాయ ల్టీని ఆదాయ వనరులుగా భావించకుండా, వేలాది మందికి నాపరాయి పరిశ్రమలు ఉపాధి కల్పిస్తున్నయనే విధంగా ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన రాష్ట్రంలోను, దేశంలో పలు రాష్ట్రాల్లో నాపరాయి పరిశ్రమల వలన వేలాది మంది జీవనం సాగిస్తున్నారు. ఈ నల్లబండలను వినియోగించే వినియోగ దారులు తగ్గి పోయారు. నాపరాయిని ముతక రాయిగా మాత్రమే వాడుతున్నారు. ఇప్పటికి నూతన భవన నిర్మాణాలకు గ్రానైట్, మార్బుల్స్, టైల్స్ ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. రవాణా కావచ్చు, వాటి తయారీకి సంబంధించిన రాయితీలు, ఇతర రాష్ట్రాలు రాయితీలను బాగా ఇస్తున్నారని, మన రాష్ట్రంలో అటువంటి రాయితీలు ఇవ్వడం లేదని వ్యాపారస్తులు చెబుతున్నారు. స్థానికంగా ఉన్ననాపరాయిని మన ప్రాంతంలోని వారే వాడడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికీ కూడా ఇతర రాష్ట్రాలలో మన నాపరాయిని వాడుతున్నారు. రాను రాను ఈ నాపరాయి వినియోగదారునికి చాలా భారంగా మారే అవకాశాలు కనిపి స్తున్నాయి. రాయల్టీ, సబ్సిడీ అవకాశాలను రాయితీ రూపంలో ఇచ్చి ఈ నాపరాయి పరిశ్రమల కార్మికులకు ఉపాధిని కల్పించి ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ రాయల్టీ లేని రాయితీని కల్పించాలని నాపరాయి పరిశ్రమల యాజ మాన్యం కోరుకుంటున్నారు.నల్ల బండల పరిశ్రమలపై ఆధారపడి బ్రతుకు తున్నామని, రెండు సంవత్సరాల నుంచి వ్యాపారం సరిగ్గా లేకపోవడం, విద్యుత్ బిల్లులో అధికంగా పెంచడం వలన, రాయల్టీ ప్రైవేటు చేయడం వలన అధిక భారంతో ఇబ్బంది పడుతు న్నామని, దానివల్ల నల్లబండల ఫ్యాక్టరీని తీసేసి వేరే వ్యాపారం చేయాలని ఆలోచి స్తున్నామని పలువురు యజమానులు వాపో తున్నారు. ఇప్పుడు విద్యుత్ బిల్లులు పెంచడం వలన, రాయల్టీని పెంచడంతో దాదాపు రెండు వేల రూపాయల భారంతో ముడి సరుకును దిగుమతి చేసుకుంటున్నామని నాపరాయి పరిశ్రమల నిర్వాహకులు చెబుతున్నారు. దీని వల్ల ఫ్యాక్టరీలో ఉండే మిషనరీ సామాన్లు అంతా గుజిరికి వేసే దుస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీని ఆదాయ వనరులుగా కాకుండా, చిన్న పరిశ్రమల మనుగడను, వేలాది కార్మికులను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## చిక్కేపల్లిలో వైసిపి కోటి సంతకాల సేకరణ

**యాడికి, నవంబర్ 6 :**
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యాడికి మండలం పరిధిలోని చిక్కేపల్లి గ్రామంలో గురువారం వైసీపీ నాయకులు గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి. నాయకులు అశోక్ రెడ్డి కార్యకర్తల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచనల మేరకు గ్రామ సర్పంచ్ సి నాగలక్ష్మి, సి అశోక్ రెడ్డి, సి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం నిర్వహిస్తున్న దానివల్ల కలిగే నష్టాలను పేద విద్యార్థుల పడే కష్టాలను ప్రజలకు వివరిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సినాగలక్ష్మి. అశోక్ రెడ్డి. సి నారాయణ రెడ్డి. దేవనాత్ రెడ్డి. డి నరేష్. ఎం.బయపరెడ్డి, పి వెంకట రమణారెడ్డి, పి పరమేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శ్రీలక్ష్మి , డి గంగాదేవి, ఎం రమాదేవి వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.



చిక్కేపల్లి గ్రామంలో సర్పంచ్ నాగలక్ష్మి. అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

## 9న ఉచిత కంటి మెగా వైద్య శిబిరం

### లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లపాటి తిరుపతినాయుడు.. అధ్యక్షులు రఘువీర్‌రావు ..





**పామిడి, నవంబర్ 6:**
శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపంలో ఈనెల 9వ తేదీ ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షులు రఘువీర్ రావు తెలిపారు. బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి వైద్యనిపుణులు కంటిచూపు మందగించిన వారిని పరీక్షించి ఉచితంగా మందులను అందజేస్తూ అవసరమైతే ఆపరేషన్లకు రెఫర్ చేసి వారే ప్రత్యేక బస్సుల్లో బెంగుళూరుకు తీసుకెళ్ళి ఆపరేషన్ల అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని తెలియజేశారు. కంటి వైద్యశిబిరానికి హాజరయ్యే వారు ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాసుపోర్టు సైజు ఫోటోలు తీసుకుని రావాలన్నారు. పామిడి మండల ప్రజలు ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, రఘువీర్ రావు కోరారు.

## ఎంఆర్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాదుకు ఘన సన్మానం

**గుత్తి, నవంబర్ 6:**
ఏపీ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన అంజన్ ప్రసాదును గురువారం ఘనంగా సత్కరించారు. పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంజన్ ప్రసాద్‌ను పలువురు ప్రజా సంఘాల నాయకులు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు దృశ్యాలు వాలు పూలదండలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జనసేన నాయకులు చిన్న వెంకటేశు బాటిల్ సురేష్ వెంకటపతి వివిధ గ్రామాలను తిరిగి చేసిన ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజన్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా తన ను నియమించడంలో సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజుతో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవి తనకు మరింత బాధ్యతను పెంచిందని భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ మరింత బలపేతం చేసి వారి హక్కుల సాధనకు అంకితభావంతో పనిచేస్తున్న ఆయన పేర్కొన్నారు.



అంజన్ ప్రసాదును సత్కరిస్తున్న ప్రజాసంఘాలు రాజకీయ పార్టీల ప్రతినిధులు

## జగన్‌ను కలిసిన వైసీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నక్కా నారప్ప

**పామిడి, నవంబర్ 6:**
మండల పరిదిలోని దేవరపల్లికి చెందిన వైసీపీ విద్యార్థి విభాగం గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షులు నక్కా నారప్ప గురువారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో ఆపార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని కలిశారు. ఎన్డీఏ ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలను ఎండగడుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిస్కారానికి కృషి చేస్తూనే పార్టీని మరింత బలోపేతం చేస్తూ రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని జగన్మోహనరెడ్డి దిశనిర్దేశం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరశిస్తూ పార్టీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం పామిడిలో పార్టీ కార్యకళాపాలు, నాయకుల పనితీరుపై నక్కా నారప్పని అడిగి తెలుసుకున్నారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నైరుతీరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి నాయకత్వంలో మరోసారి గుంతకల్లుపై వైసీపీ జెండాను ఎగురవేసి నియోజకవర్గ ఎమ్మెలేగా వై.వెంకట్రామిరెడ్డిని మిమ్మల్ని (జగన్మోహనరెడ్డి) తిరిగి ముఖ్యమంత్రిగా చేయటానికి సైనికుల్లా ముందుకు సాగుతామని ఆయనకు తెలియజేసినట్లు నక్కా నారప్ప వెల్లడించారు.




జగన్మోహనరెడ్డిని కలిసిన వైసీపీ విద్యార్థి విభాగం గుంతకల్లు నియోజకవర్గ అధ్యక్షులు నక్కా నారప్ప

## జిల్లాలో అన్ని మండలాలను కరువుగా ప్రకటించాలి

### ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలి.. వైఎస్సార్సీపి ఐటీవిభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి..

**గుత్తి, నవంబర్ 6:**
అనంతపురం జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని, రైతులకు సకాలంలో ఇన్సూరెన్స్ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని వైఎస్ఆర్సిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడుకి వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం విచారకరం అన్నారు.ఇలానే రాయలసీమ పై వివక్ష చూపితే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాం అన్నారు. అనంతపురం జిల్లాలో ఇప్పటికే పంటలు పండక రైతులు కుదేలయ్యారన్నారు.సరైన వర్షాలు లేక పంటలు ఇంతవరకు వెయ్యలేదు ఆరా కోరా పదునులో వేసిన పంటలు మొలకెత్తక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి ఇరవైవేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు.ఈసంవత్సరం కూడా పంటలు వేయాలన్నా రైతులతో రూపాయి లేదు కనీసం ఎకరాలు పదివేలు పంట సహాయం చేయాలన్నారు.ఒక్క పంటకు గిట్టుబాటుధర లేదు పండ్ల కాయగూరల తోటల రైతులురెట్లు లేక తీవ్ర నష్టాల పాలవుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు.కొన్ని మండలాల్లో అధిక వర్షపాతం కొన్ని మండలాల్లో అల్ప వర్షపాతం నమోదయ్యింది రైతులను అందుకుంటే మనుగడ సాగిస్తారు లేకుంటే వ్యవసాయం చేయడం కష్టతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ప్రచార కమిటీ మండల అధ్యక్షుడు దేవేంద్ర, సోషియల్ మీడియా మండల అధ్యక్షుడు గాదిలింగ , ఉపాధ్యక్షుడు అనుష్ రెడ్డి, నాయకులు సుభాష్ రెడ్డి ఖాజా తదితరులు పాల్గొన్నారు.



ఏడిఏ వెంకటరాముడికి వినతిపత్రం అందజేస్తున్న వైకాపా నాయకులు

## నేటి నుంచి హాస్టళ్ల సంక్షేమ యాత్ర

### హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ నాయక్ ..

**గుత్తి, నవంబర్ 6:**
అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ గురుకుల హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈనెల ఏడో తారీఖు నుండి 12 వరకు హాస్టళ్ల సంక్షేమ యాత్ర నిర్వహిస్తున్నట్లు హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ నాయక్ పేర్కొన్నారు. గురువారం గుత్తి పట్టణంలోని హాస్టల్ విద్యార్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీ, మరియు ట్రైబల్ గురుకులాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని సమస్యల పరిష్కారానికి 7 నుంచి నుండి 12వతేదీ వరకు యాత్ర నిర్వహిస్తున్నామని విద్యార్థుల సమస్యలు ఎస్టీ, ఎస్సీ, హాస్టల్స్ కు సొంత భవనాలు లేక బాలురు, బాలికలు అద్దె భవనాలో విద్యార్థిని, విద్యార్థులు, ఉంటున్నారని, మౌళిక వసతులు ప్రహరీ, గదులు, వాటర్ లైటింగ్, మరుగుదొడ్లు సరిగ్గా లేవన్నారు. దీంతో విద్యార్థినీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని సొంత భవనాలు నిర్మించాలని, భవనాలకు మరమ్మతులు చేయించాలన్నారు. ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనారిటీ హాస్టళ్లకు సొంత భవనాలు లేవని, అద్దె భవనాల్లో నిర్వహిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. గురుకులాల్లో మౌళిక వసతులు కల్పించాలని, పెండింగ్ బిల్లు, మెన్ ప్రకారం భోజనం అందించాలన్నారు. వార్డన్లు, ప్రిన్సిపాళ్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మణికంఠ, రమేష్, గోపినాథ్, బాబురావు, అశోక్, ధరణి కుమార్, భాస్కర్ రెడ్డి, రాజశేఖరరెడ్డి, రాజశేఖర్ , ఛతునాయక్ ,శ్రీనివాస్ నాయక్ ,రామంజి , రామకృష్ణ నాయక్ పాల్లొన్నారు .



సమావేశంలో మాట్లాడుతున్న హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ నాయక్

## జాతీయ పోటీలకు అనిల్ ఎంపిక

**తాడిపత్రి, నవంబర్ 6:**
పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ఈనెల 3, 4న నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో సెలక్షన్ పోటీలలో తాడిపత్రికి చెందిన తైక్వాండో క్రీడాకారుడు అనిల్ విశేష ప్రతిభ కనబరచి జాతీయ పోటీలకు ఎంపికైనాడని తైక్వాండో మాస్టర్ సాయి తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ తైక్వాండో సాయి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన అనిల్ ఈ నెల 25న అరుణాచల్ ప్రదేశ్‌లో జరగబోయే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక అయ్యాడని తెలిపారు. అనిల్ రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఆనందకరమని, జాతీయ స్థాయిలో కూడా మెడల్ సాధించి రాష్ట్రం, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన అనిల్‌ను అభినందిస్తున్న దృశ్యం

## కుష్టువ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

### డిపిఎమ్ఓ రామచంద్ర..

**యాడికి, నవంబర్ 6 :**
యాడికి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద ప్రైవేట్ పాఠశాలలో గురువారం కుష్టువ్యాధి నిర్మూలనపై డిపిఎంఓ రామచంద్ర విద్యార్థులకు అవగాహన కలిగించారు. కుష్టువ్యాధి లక్షణాలపై విద్యార్థులకు డిప్యూటీ పేరా మెడికల్ ఆఫీసర్ పి. రామచంద్ర అవగాహన కల్పించారు. స్పర్శ లేని మచ్చలు ఎవరికైనా ఉంచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఉచితంగా చికిత్స చేయించుకుని మందులు తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు, వాటి లక్షణాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న డిపిఎంఓ రామచంద్ర



కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న డిపిఎంఓ రామచంద్ర

## ఉల్లాస్- అక్షరాంధ్ర కార్యక్రమంపై శిక్షణ

**యాడికి, నవంబర్ 6 :**
యాడికి మండలం కేంద్రంలోని వెంగమ నాయుడు కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర మండల సమైక్యలో గురువారం ఉల్లాస్- అక్షరాంధ్ర కార్యక్రమంపై విఓఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా ప్రతి గ్రామం నుంచి గుర్తించిన నిరక్షరాస్యులను వాలంటీర్లు వారికి బోధన చేసి ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతపై అభ్యాసకులకు నేర్పించి వారిని సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో వీరరాజు అన్నారు. వాలంటీర్లులు గుర్తించిన అభ్యాసకులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని అందుకొరకు మీరు స్వచ్ఛంద సేవ చేయాలని వయోజన విద్య శాఖ సూపర్వైజర్ లక్ష్మీనారాయణ తెలియజేశారు . ఈ శిక్షణలో ఎంఈఓ-2 ధనలక్ష్మి , ఏపీఎం చంద్రశేఖర్ ,ఏపీవో మద్దిలేటి, సీసీలు, ఎంఎస్ఎ. వివోఏలు ,వాలంటీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు.




అక్షరాంధ్ర శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వీరరాజు. ఏపిఎం చంద్రశేఖర్ ఎంఈఓ -2 ధనలక్ష్మి



అక్షరాంధ్ర శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో వీరరాజు. ఏపిఎం చంద్రశేఖర్ ఎంఈఓ -2 ధనలక్ష్మి

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు విజన్ విద్యార్థి చరణ్ ఎంపిక

**యాడికి, నవంబర్ 6 :**
యాడిక విజన్ హైస్కూల్ విద్యార్థి చరణ్ సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. కొనకొండ్లలో జరిగిన సబ్ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో విజన్ విద్యార్థి ఎల్లపు చరణ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అనంతపురం జిల్లా జట్టు తరపున ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చరణ్, శిక్షణ ఇచ్చిన ప్రసాద్‌ను విజన్ ఉపాధ్యాయ బృందం అభినందించింది.



సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయిన చరణ్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

## కోటి దీపోత్సవంపై నేడు సమీక్ష సమావేశం

**ఆత్మకూరు, నవంబర్ 6:**
దేవదాయ ధర్మదాయ శాఖ, కమీషనర్ ఆదేశాల మేరకు కార్తీక మాసం మూడవ ఆదివారాన్ని పురస్కరించుకుని పంపనూరులో కార్తీక కోటి దీపోత్సవం నిర్వాహణపై శుక్రవారం ఉదయం 10 గంటలకు సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈఓ బాబు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం అవరణలో మండల అభివృద్ధి అధికారి సమక్షంలో, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది భక్తులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ప్రతి ఏటా కార్తీకమాసం 3వ ఆదివారం పంపానురులో కోటి దీపోత్సవం నిర్వహిచడం అనవాయితీ. మండల స్థాయి అధికారులు , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు , భక్తులు , ఆలయ అర్చక, కార్యాలయ సిబ్బంది అందరూ తప్పకుండా హాజరు కావాలసిందిగా ఈఓ కోరారు.




జగన్‌ను కలిసిన రఘునాథరెడ్డి

## జగన్‌ను కలిసిన వైసిపి సీనియర్ నేత రఘునాథరెడ్డి

**అనంతపురం కల్చరల్, నవంబర్ 6:**
వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అనంతపురం వైసిపి సీనియర్ నేత కసనూరు రఘునాథరెడ్డి కలిసారు. ఈ మేరకు గురువారం వైసిపి కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తాను పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నానని, తనకు రాష్ట్ర స్థాయిలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. అదే విధంగా పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తల గురించి వై యస్ జగన్ తో చర్చించారు. ఇందుకు వై యస్ జగన్ సముచితం వ్యక్తం చేస్తూ పార్టీ కోసం పనిచేసేవారికి, సీనియర్లను పార్టీ మరచిపోదని, అందరికీ సరైన సమయంలో మంచి అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలో అనంత వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించుకుంటామని కసనూరు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కసనూరు రఘునాథరెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, 2029 లో జరగబోయే ఎన్నికలలో వైసిపి పార్టీని గెలిపించుకొని వై యస్ జగన్ ను మరి ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు.

## విశేష పుష్పాలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, నవంబర్ 6:**
పెన్నానది పరివాహక ప్రాంతంలో వెలిసి దక్షిణ కాశీగా పిలువబడుతున్న చారిత్రాత్మక శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం 16వ రోజున గురువారం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి విశేష పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు గావించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రోళ్ల ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రిపై దాడికి ఖండన

*మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి ..*

**రోళ్ల, నవంబర్ 6 :**
ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రిపై వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ భర్త రంగేగౌడ్ చేసిన దాడి అత్యంత హేయమైన, కిరాతక చర్య. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తూ మండల అభివృద్ధి కోసం నిజాయితీగా పని చేస్తున్న అధికారుల మీద, మృగంలాగ మీద పడి, విచక్షణారాహితంగా దాడి చేయడాన్ని ప్రజాస్వామ్య వాదులందరు ముక్త కంఠంతో ఖండించాలని మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి పేర్కొన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతానికి అధికారులు రావడానికి జంకుతున్న తరుణంలో ఇలాంటి దౌర్జన్య, హింసాత్మక సంఘటనలు మరింత కృంగదీస్తాయి. ఎంపీడీఓ మీద జరిగిన డాడీ ఘటనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రమేయమున్న వారందరి మీద కఠిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. అధికారులు ఎవరు అభద్రతాభావానికి గురి కావద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియచేసారు.



## ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రిపై దాడి అమానుషం

*ఖండించిన మండల టిడిపి నాయకులు ..*

**రోళ్ల, నవంబర్ 6 :**
మండల ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రిపై వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ భర్త విజయ రంగేగౌడ్ చేసిన అమానుష దాడిని రోళ్ల మండల తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్, బి.ఎస్. గురుమూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు, ఎన్. దాసరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు,జి.కె. ఈరన్న, ఏపీ ఐ ఐ సి డైరెక్టర్, రామక్రిష్ణ, టీడీపీ నాయకులు భరత్, ఆనంద్, నాగేంద్ర, తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మండల ప్రజలకు ఇటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అటు అభివృద్ధి కోసం కృషి చేస్తు, విధినిర్వహణలో ఉన్న మండల అధికారుల మీద పట్టపగలే విచక్షణారహితంగా దాడిచేయడం, అత్యంత కిరాతకమైన చర్య.ఎంపీడీఓ మీద డాడీ చేసిన వైసీపీ నాయకుని మీద వెంటనే కఠినమైన చర్య తీసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. బాధితులు ఎంపీడీఓ కి మండల తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియచేస్తూ, వైసీపీ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకొని ప్రవర్తించాలని మండిపడ్డారు.ఈ ఘటనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రమేయమున్నా వారందరి మీద చర్య తీసుకొని, అధికారులు స్వేచ్ఛగా విధులు నిర్వహించటానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు.

## ఎంపీడీఓపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార సమితి కన్వీనర్ వివిఎం పాండురంగప్ప ..*

**రోళ్ల, నవంబర్ 6 :**
మండల ఎంపీడీఓ నాగేశ్వరాశాస్త్రి పై వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ భర్త విజయ రంగేగౌడ్ చేసిన అమానుష దాడిని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అతనిపై వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార సమితి కన్వీనర్ వివిఎం పాండురంగప్ప డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మండల ప్రజలకు ఇటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అటు అభివృద్ధి కోసం కృషి చేస్తు, విధినిర్వహణలో ఉన్న మండల అధికారుల మీద పట్టపగలే విచక్షణారహితంగా దాడిచేయడం, అత్యంత కిరాతకమైన చర్య.ఎంపీడీఓ మీద డాడీ చేసిన వైసీపీ నాయకుని మీద వెంటనే కఠినమైన చర్య తీసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. బాధితులు ఎంపీడీఓ గారికి మండల తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియచేస్తూ, వైసీపీ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకొని ప్రవర్తించాలని హెచ్చరిస్తున్నాం. ఈ ఘటనలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రమేయమున్నా వారందరి మీద చర్య తీసుకొని, అధికారులు స్వేచ్ఛగా విధులు నిర్వహించటానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని పోలీస్ ఉన్నతాధికారులను కోరుతున్నానన్నారు.



## వైఎస్ జగన్‌ను కలిసిన మంజునాథ్

**రొళ్ల, నవంబర్ 6 :**
వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం మండల వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి దొమ్మరహట్టి మంజునాథ్ కలిశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ లక్షలాది మంది కలల్లో కనిపించే జగన్ పక్కన తాను నిలిచిన ఈ క్షణం, నా జీవితానికి దక్కిన గొప్పవరమని పేర్కొన్నారు.



వైసిపి అధినేత జగన్‌ని కలిసిన మంజునాథ్

# గ్రామగ్రామాన కోటి సంతకాల సేకరణ

## వైకాపా కన్వీనర్ మబ్బు అశోకవర్ధన్ రెడ్డి..

**తనకల్లు, నవంబర్ 6:**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తనకల్లు మండల పరిధిలోని కోటపల్లి పంచాయతీ దేవలంతండా దందువారిపల్లి, ముండ్లవారిపల్లి గ్రామ పంచాయతీలలో వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తనకల్లు మండల కన్వీనర్ అశోక వర్ధన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు తొందరపడుతోందని ఆరోపించారు. అలాంటి నిర్ణయం సరికాదని, దీనిపై ప్రజలకు తెదేపా సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొండకమర్ల ముస్తఫా, రెడ్డప్ప రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్ నాయుడు,రమణ నాయక్, నాగ నాయక్ ,అంగడి నరసింహులు, నరసింహులు ,బయరెడ్డి, మహేష్, రామాంజులు, మద్దే నరసింహులు ,వెంకటేష్ నాయక్,కృష్ణ నాయక్ ,బాబు నాయక్ వార్డ్ మెంబర్, గోపాల్ నాయక్ వార్డ్ మెంబర్,తిరుపాల్ నాయక్, ఆదినారాయణ నాయక్, రామ్మూర్తి నాయక్ వార్డ్ మెంబర్, గోపాల్ నాయక్, మునే నాయక్, కే కృష్ణ నాయక్ (హైదరాబాద్), కిరణ్,నాగభూషణ ఉపసర్పంచ్,వేమనారాయణ, శ్రీరాములు, లోకేష్ నాయుడు, అనిల్ లతో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు



కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు

# మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే..

## వైసీపీ కోటి సంతకాల సేకరణ.. మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి

**బత్తలపల్లి, నవంబర్ 6:**
పేద పిల్లల భవిష్యత్తు మారాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అవుతేనే పిల్లల భవిష్యత్తు మారుతుందని వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలం లోని కోడేకండ్ల గ్రామంలో మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పేదల ఆరోగ్య హక్కు రక్షణ ప్రభుత్వం బాధ్యత అని, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడేకండ్ల గ్రామంలో యువత, మహిళలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రభుత్వ నిర్ణయానికి తమ తీవ్ర వ్యతిరేకత ను సంతకాలతో వ్యక్తం చేశారు అన్నారు. పేదల ఆరోగ్య హక్కు రక్షణ ప్రభుత్వ బాధ్యత అని, ప్రజా వైద్య సేవలను ప్రైవేటు రంగానికి అప్పగించడం పేద విద్యార్థులు సాధారణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని వారన్నారు.సేకరించిన సంతకాలను గవర్నర్కు సమర్పించి, ప్రభుత్వ ప్రైవేటుపరమైన నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా అభిప్రాయాన్ని అధికారికంగా తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కట్టించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వమే కట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బండి వీరనారప్ప,బ్యాల్ల పెద్దయ్య, అరవేటి సోమశేఖర, దేవరప్ప, బేల వీర్నరప్ప,లాగే నరేష్, పిక్కిలి మనోహర, భాస్కర, ఓబుళపతి, నారప్ప, మునెప్ప, దివాకర్ రెడ్డి, శ్రీకాంత్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



కోడెకండ్ల గ్రామంలో సంతకాలు సేకరిస్తున్న వైసిపి నేతలు

# ఎంపీడీవోపై మాజీ ఎంపీపీ భర్త దాడి

**బిల్లుల విషయంలో గొడవ..**
**ఎంపీడీవోను కిందకు తోసేసిన వైకాపా నాయకుడు**
**భగ్గుమన్న ఉద్యోగులు..**
**రక్షణ కల్పించాలి..**
**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి..**
**ఎంపీడీఓకు సంఘీభావం..**

**రొళ్ల, నవంబర్ 6 :**
విధి నిర్వహణలో ఉన్నఎంపీడీవో నాగేశ్వరశాస్త్రిపై వైకాపా నాయకుడు మాజీ ఎంపీపీ భర్త విజయరంగే గౌడు దాడికి పాల్పడ్డారు. గురువారం ఎంపీడీవో నాగేశ్వరశాస్త్రి మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తుండగా వైకాపా నాయకుడు బిల్లు విషయమై ఎంపీడీవో తొ వాగ్వాదానికి దిగారు. బకాయి బిల్లులో వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పాలకవర్గం రద్దైనా కావడం మెజారిటీ ఎంపీటీసీలు కొత్త పాలకవర్గం ఎన్నికయ్యేంత వరకు బిల్లులు చెల్లించకూడదని తెలియజేసారని తెలిపారు. అనంతరం విధులు ముగించుకొని బయటకు వెళుతుండగా వెనకాల నుంచి వచ్చిన వైకాపా నాయకుడు దుర్భాషలాడుతూ కిందకు తోసేసాడు. వెంటనే అక్కడున్న డ్రైవర్ రామ్మోహన్ ఎంపీడీవోను పట్టుకున్నారు. కుడికాలి మోకాలికి గాయాలు కావడంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎంపీడీవోపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న గుడిబండ ఎంపీడీవో చెన్నకేశవ, ఏవో ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనాథ్, పరమేష్ అక్కడికి చేరుకొని ఆయనకు మద్దతు తెలిపారు. విధుల్లో ఉన్న ఎంపీడీవో పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు. సీఐ రాజకుమార్, స్థానిక ఎస్ ఐ వీరేష్, అగళి ఎస్ ఐ సుమన్, రొద్దం ఎస్ఐ వీరాంజనేయులు ఈ విషయం పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.



తనపై జరిగిన దాడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రి, సిబ్బంది



ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రి

# దేవర ఎద్దు వేల్పుకు రూ.2.5 లక్షల విరాళం

**తలుపుల, నవంబర్ 6:**
శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం బండ్లపల్లిలోని శ్రీ ఓబులేసు స్వామి దేవరా ఎద్దు వేల్పునకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి, డీకే బాబు రెండు లక్షల 50 వేల రూపాయల వివాహం ప్రకటించారు. బుధవారం రాత్రి బండ్లపల్లి ఓబులేశ్వర స్వామి ఆలయంలో జరిగిన కార్తీక దీసోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవర వేల్పునకు సాయం అందించాలని కాపులు కోరగా రెండు లక్షల యాభై వేలరూపాయలు తన వంతు సాయంగా అందజేస్తానని ఆయన ప్రకటించారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా వెలిగించిన దీపాలను ఆయన పరిశీలించారు. అనంతరం స్వయంగా ఆయన సైతం దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి.సూర్యనారాయణ రెడ్డి, బిపి ఓబుల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



కార్తీకదీపం వెలిగిస్తున్న డీకే బాబు



దేవర ఎద్దు వేల్పుకు విరాళం పకటిస్తున్న వైకాపా మండల కన్వీనర్ డీకే బాబు

## ప్రభుత్వ అధికారుల జోలికి వస్తే సహించేది లేదు

**వైసీపీ గూండాలు, ఆకురౌడీలు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి..**
**రోళ్ల ఎంపీడీఓపై దాడికి ఖండన..**
**శాసనసభ్యులు ఎంఎస్ రాజు ..**

**రోళ్ల, నవంబర్ 6 :**
రోళ్ల మండల ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రిపై వైసీపీ గూండా విజయరంగేగౌడ్‌దాడిని ప్రభుత్వంపై దాడిగా పరిగణిస్తున్నామని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. రాష్ట్రంలో ప్రజలు పారదర్శకంగా ఎన్నుకున్న విజనరీ లీడర్ చంద్రబాబు సారథ్యంలోని ప్రజాసంక్షేమ ప్రభుత్వం అధికారంలో ఉందని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. కూటమి పాలనలో రౌడీలు, గూండాలు, ఆకురౌడీల ఆటలు సాగవని తీవ్రంగా హెచ్చరిస్తునమన్నారు.వైసీపీ నేతలు, రౌడీలు, గూండాలు, ఆకురౌడీలు, పిల్లరౌడీలు ఒళ్లు దగ్గరపెట్టుకుని వ్యవహరించాలని ప్రజల మన్ననలు పొందలేని చేతకాని దద్దమ్మలు ఆ కోపాన్ని నిజాయితీగల అధికారులపై చూపించడం దుర్మార్గమన్నారు. జగన్మోహన్ రెడ్డి సైకో పాలనలో విచ్చలవిడిగా రెచ్చిపోతే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. కారణాలు ఏవైనా కావొచ్చు....ప్రభుత్వ అధికారిని దుర్భాషలాడడం, పిడిగుద్దులు గుద్దడం పూర్తిగా ఆటవిక చర్య...దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విజయరంగేగౌడ్ చేతిలో దాడికి గురైన రోళ్ల ఎంపీడీఓ నాగేశ్వరశాస్త్రికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.



## సీనియర్ సంగీత కళాకారునికి సత్కారం

**బత్తలపల్లి, నవంబర్ 6 :**
సీనియర్ సంగీత కళాకారుడు నారాయణస్వామిని ఘనంగా సత్కరించారు. గురువారం మండలంలోని సంజీవపురం కాటికోటేశ్వర క్షేత్రంలోని మహంకాళీమాత ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలను బుధవారం, గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు నిర్వహకులు 25 కిలోల తైల సామర్థ్యం గల దీపాన్ని నార్పల మండలం బిపప్పూరు గ్రామానికి చెందిన సీనియర్ రంగస్థల కళాకారుడు, వాస్తు, జ్యోతిష్య నిపుణులు, గౌరవ డాక్టరేట్ గ్రహీత నారాయణస్వామి చేతులు మీదుగా దీప ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఆనంతరం ఆలయ ట్రస్టు నిర్వహకులు నారాయణస్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ నారాయణస్వామి కళారంగానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఆయన ఎందరినో కళాకారులను తయారు చేయడమే కాకుండా అధ్యాత్మిక రంగాల్లో ఇప్పటికీ సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటి సభ్యులు యం. చంద్రాయుడు. యం. రామకృష్ణ. యం.ఆర్.ఎస్ మారుతి (కన్నడ సినీ నటుడు) యం.ఈశ్వరయ్య, యం. కాటమయ్య, యం. నాగరాజు, యం.కె.వేణు, యం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణస్వామిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

## ఎస్సై వీరేష్‌కి సన్మానం

**రోళ్ల, నవంబర్ 6 :**
పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ వీరేష్ ను గురువారం మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ మడకశిర తాలూకా ఉపాధ్యక్షులు వన్నప్పపాళ్యం కృష్ణమూర్తి,హులీకుంట నాగరాజు,హొలీకుంట పంచాయతీ అధ్యక్షులు నారాయణ, యూనిట్ ఇంచార్జ మీసేవ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మూర్తి ఫీల్డ్ అసిస్టెంట్ చంద్ర,బూత్ ఇంచార్జ నాగరాజు గుడ్డ గురికి నరసయ్య వన్నప్పపాళ్యం హనుమంతరాయ మల్లినమడుగు సురేష్, దొమ్మరట్టి సినప్ప, రవి,హరీష్, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్ఐ వీరేష్‌ను సన్మానించిన టిడిపి నాయకులు

## రెండు ద్విచక్రవాహనాలు ఢీ

**ముగ్గురికి తీవ్రగాయాలు**

**బత్తలపల్లి, నవంబర్ 6 :**
మండల కేంద్రమైన బత్తలపల్లిలో గురువారం రాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు మండల కేంద్రమైన బత్తలపల్లిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన బేల్దారి బాలన్న ద్విచక్రవాహనంలో పనులు ముగించుకుని ఇంటికి వెలుతుండగా అదేకాలనీకి చెందిన లక్ష్మీదేవిని సైతం ఎక్కించుకుని వెలుతున్నాడు. తాడిపత్రి రోడ్డులోని మనోహర్ మామిడి తోట వద్దకు రాగానే మండలంలోని వెంకటగారిపల్లికి చెందిన వడ్డె రమణయ్య తన ద్విచక్రవాహనంలో వెలుతూ ముందు వెలుతున్న ద్విచక్రవాహనం ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో వారు ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స ఆనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



ప్రమాదంలో గాయపడిన బాలన్న, లక్ష్మీదేవి, రమణయ్య

## తల్లీకూతురు అదృశ్యం

**కేసు నమోదు చేసిన పోలీసులు..**

**బత్తలపల్లి, నవంబర్ 6 :**
తన భార్య,మూడు సంవత్సరాల కూతురు కనిపించడం లేదని భర్త పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బత్తలపల్లి గ్రామంలోని కోటీ కాలనీలో గోగుల రాజు, పూజిత మూడు సంవత్సరాల కూతురు అక్షర తో నివాసముంటున్నారు. ఆమె ఒక నెల కిందట తన భర్తకు తెలియకుండా డాక్రా సంఘంలో 9వేలు తీసుకొని, ఖర్చు చేసింది. విషయం తెలుసుకున్న భర్త ఎందుకు డబ్బు ఖర్చు చేసినా అని అడిగి గొడవ పడుతూ, ఆ విషయం పూజిత అమ్మ నాన్నలకు చెప్పగా వారు కూడా పూజితనే మందడించారని తెలిపారు. గురువారం ఉదయం కూడా అదే విషయం భార్యాభర్తలిద్దరూ గొడవపడి, భర్త రాజు ఉదయం పదిగంటల సమయంలో తాడిమరి మండలం నార్సింపల్లి గ్రామంలో గృహప్రవేశమునకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటిలో తన భార్య తన మూడు సంవత్సరాల కూతురు ఇంట్లో కనిపించబోయే సరికి,చుట్టుపక్కల వెతికినప్పటికీ ఆచూకీ తెలియకపోవడం తో బత్తలపల్లి పోలీస్ స్టేషన్ నందు భర్త రాజు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ చేసి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు.




బత్తలపల్లి పోలీస్ స్టేషన్

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**పెద్దకడబూరు, నవంబర్ 6 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామానికి చెందిన ఎద్దుల బాబు, రామలక్ష్మీ కూతురు వైష్ణవి వెన్నెముక వ్యాధితో బాధపడుతున్నారు. చిన్నారి వైష్ణవికి వెన్నెముక ఆపరేషన్ చేయించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 2.50 లక్షల ఎల్వోసీని గురువారం మంత్రాలయం మండలం మాధవరంలోని టీడీపీ క్యాంప్ కార్యాలయంలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. తన కూతురు వైష్ణవి ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందించిన టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డిలకు ఎద్దుల బాబు, రామలక్ష్మీ దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సీఎం సహాయ నిధి వరంలాంటిదని సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. పేదలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాలవాడి టీడీపీ టౌన్ అధ్యక్షులు బోయ యంకన్న, నాయకులు భీమన్న, బీమా, శాంతప్ప, రంగన్న, దేవదానం తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి కింద రూ. 2.50 లక్షలు అందజేస్తున్న టిడిపి నేతలు

# ఆదోని జిల్లా, పెద్ద హరివనం మండల కేంద్రం చెయ్యాలని రాస్తారోకో

**ఆదోని నవంబర్ 6:**
ఆదోనిని జిల్లా చేయాలని, పెద్ద హరివాణం గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని కోరుతూ పెద్ద హరివాణం గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి సిరుగుప్ప, ఆదోని రోడ్డుపై రాస్తారోకో చేశారు. రాస్తారోకో చేయడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు రంగంలో దిగి రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులను అదుపులోకి తీసుకున్నారు. తమకు ఆదోని నీ జిల్లా చేయాలని, తమ గ్రామాన్ని మండల కేంద్రముగా చేసేంతవరకు పోరాటం ఆగేది లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. రాయలసీమ నీటిపారుదల సంఘం నాయకులు ఆదినారాయణ రెడ్డి తో పాటు గ్రామస్తులను ఎస్పీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



రాస్తారోకో చేస్తున్న పెద్ద హరివాణం గ్రామస్తులు

# సెమీ భారత రాజ్యాంగం 76వ దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు, నవంబర్ 6 :**
ఎమ్మిగనూరు పట్టణంలోని ఐటిఐ కాలేజీలోపూలే అంబేద్కర్ ఐడియాలజీ కోఆర్డినేటర్ ఏసీ దేవదానం అధ్యక్షతన సెమీ భారత రాజ్యాంగం 76వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే , అంబేద్కర్ చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిక్కీ కోఆర్డినేటర్ పల్లవి దిలీప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులన్నీ ప్రతి విద్యార్థి చదువుకొని హక్కులను కాపాడుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరి మీద ఉంని అన్నారు ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు



అంబేద్కర్, పూలే చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు





మాట్లాడుతున్న డిక్కీ కోఆర్డినేటర్ పల్లవి దిలీప్ . హాజరైన విద్యార్థులు

# 12 తులాల బంగారం సూట్‌కేస్ అప్పగింత

## నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్ చంద్రశేఖర్.

**అనంతపురం రూరల్, నవంబర్ 6:**



అనంతపురం నగరంలోని తాడిపత్రి బస్టాండ్ పరిసరాల్లో శనివారం చోటుచేసుకున్న ఈ ఘటన ప్రస్తుతం నగరవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నంద్యాల జిల్లాకు చెందిన లక్ష్మి తన భర్త, కుమారుడితో కలిసి అనంతపురం వచ్చింది. నగరంలోని 80 ఫీట్ రోడ్, మారుతి నగర్‌లో జరిగే వివాహానికి వెళ్లేందుకు వారు ఆటోడ్రైవర్ చంద్రశేఖర్ ఆటో ఎక్కారు. రాంనగర్ వద్ద దిగిన తర్వాత తొందరలోనే తమ సూట్‌కేస్ ఆటోలో మర్చిపోయారు. రెండు గంటల తర్వాత బ్యాగు కనిపించకపోవడంతో లక్ష్మి తీవ్ర ఆందోళనకు గురై ఎక్కడికక్కడ వెతుకుతుండగా, మరోవైపు ఆటోడ్రైవర్ చంద్రశేఖర్ తన ఆటోలో సూట్‌కేస్ మిగిలిపోయినట్లు గమనించాడు.

ఆయన వెంటనే లక్ష్మి దిగి వెళ్లిన ప్రదేశం వద్దకు తిరిగి వెళ్లి వారికోసం వెతికాడు, కానీ వారెక్కడా కనిపించకపోవడంతో చివరికి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి "ప్యాసింజర్లు మర్చిపోయిన సామాను ఇది" అంటూ సూట్‌కేస్‌ను పోలీసులకు అప్పగించాడు. వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు గారు సూట్‌కేస్ తెరిచి పరిశీలించగా అందులో సుమారు 12 తులాల బంగారం ఉందని గుర్తించారు. అదే సమయంలో లక్ష్మి కూడా స్టేషన్‌కి చేరుకుని తన సూట్‌కేస్ పోయిందని ఫిర్యాదు చేసింది. డీఎస్పీ గారు ఆటో డ్రైవర్ని ప్రశంసించి శాలువా కప్పి అభినందించారు.

# వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిసిన దయ్యాల మహబూబ్

**పెద్దకడబూరు, నవంబర్ 6:**
తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దకడబూరు గ్రామానికి వైసీపీ విద్యార్థి విభాగం మంత్రాలయం తాలూకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్ హాజరయ్యారు. సమావేశ అనంతరం దయ్యాల మహబూబ్ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రాలయం నియోజకవర్గంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను, రాజకీయ పరిస్థితులను వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు.



వైసీపీ విద్యార్థి విభాగం మంత్రాలయం తాలూకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్‌కు శాలువా కప్పుతున్న వైఎస్ జగన్



వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిసిన వైసీపీ విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షులు దయ్యాల మహబూబ్

పీపీపీ విధానాన్ని నిరసిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మంత్రాలయం నియోజకవర్గంలో ప్రజలు, విద్యార్థుల నుంచి వస్తున్న విశేష స్పందన గురించి వివరించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు మంత్రాలయం నియోజకవర్గ విద్యార్థి విభాగం కమిటీలోని సభ్యులు సైనికుల్లా పని చేస్తామని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హామీ ఇచ్చారు. వైఎస్ జగన్ కలిసే సువర్ణ అవకాశం కల్పించిన మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు సీతారామిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిబంధనలు పాటించని ఐదు ఆటోలు సీజ్

## ఎస్సై నిరంజన్ రెడ్డి..

**పెద్దకడబూరు, నవంబర్ 6 :**
రోడ్డు భద్రత నియమాలు, నిబంధనలు పాటించని ఐదు ఆటోలను ఎస్సై నిరంజన్ రెడ్డి గురువారం సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పెద్దకడబూరు గ్రామంలోని వివిధ పాఠశాలలకు విద్యార్థులను పరిమితికి మించి ఎక్కిస్తున్నారన్నారు.



పరిమితికి మించి విద్యార్థులను, కూలీలను తీసుకెళుతున్న ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై నిరంజన్ రెడ్డి



పరిమితికి మించి విద్యార్థులను, కూలీలను తీసుకెళుతున్న ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై నిరంజన్ రెడ్డి

అలాగే వివిధ గ్రామాల నుంచి కూలీలను పరిమితికి మించి తీసుకెళుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరిగితే బాధ్యులెవరని ఆటో డ్రైవర్లను ప్రశ్నించారు. డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. ఆటోలలో పరిమితికి మించి విద్యార్థులను గానీ, కూలీలను గానీ, ప్రయాణికులను గానీ ఎక్కించుకున్నట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.

# వైసిపి ఇన్చార్జి రాజీవ్ రెడ్డికి సన్మానం

## గుడేకల్ నేతలు..

**ఎమ్మిగనూరు, నవంబర్ 6 :**
వైసిపి నూతన ఇన్చార్జి రాజీవ్ రెడ్డిని గుడేకల్ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి శాలువాతో సత్కరించారు, అనంతరం రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ మన అధినేత జగన్ ను 2029 లో ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టమే మన బాధ్యతని ఏ కార్యకర్త ఇబ్బందులకు గురైన మేము వెన్నంటే ఉంటామని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో, మద్రి సూరి టఅలియాస్ డాన్ఊ,మద్రి కర్ణ, హుసేని, శాంతిరాజు, కద్రెన్న, నాగరాజు, బుడ్డ మారెప్ప కుమారుడు శాంతి, రాజు,శాంతి, తేజ చిన్న, తదితరులు పాల్గొన్నారు



వైసిపి ఇన్చార్జి రాజీవ్ రెడ్డిని సన్మానిస్తున్న గుడేకల్ వైకాపా నేతలు





ప్రజాదర్బార్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి . హాజరైప ప్రజలు

# సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

## పజల నుంచి అర్జీలు స్వీకరణ.. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ..

**ఎమ్మిగనూరు, నవంబర్ 6:**
ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కుర్ని కల్యాణ మండపంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ఆయా వార్డులకు సంబంధించిన ప్రజల అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వంలో మంచి ప్రభుత్వం అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, పట్టణ కమిటీ సభ్యులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇంచార్జిలు, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాదర్బార్‌లో బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి



మాట్లాడుతున్న ఎస్సై నిరంజన్ రెడ్డి

# కర్నాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

## ఒకని అరెస్టు .. ఎస్సై నిరంజన్ రెడ్డి ..

**పెద్దకడబూరు, నవంబర్ 6 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో అక్రమంగా కర్నాటక మద్యం అమ్ముతున్న కురవ మహదేవను అరెస్టు చేసినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి గురువారం తెలిపారు. నిందితుని నుంచి కర్నాటకకు చెందిన 30 టెట్రా ప్యాకెట్లను, రూ. 1000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే నిందితుడు మట్కా, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్సై రమేష్ రెడ్డి

# ఆటోల్లో పరిమితికికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు

## ఎస్షై రమేష్ రెడ్డి ..

**కోసిగి, నవంబర్ 6 :**
కోసిగి, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు వెళ్లే ఆటోల్లో పెరిమితికికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు నమోదు చేస్తామని కోసిగి ఎస్సై రమేష్ రెడ్డి హెచ్చరించారు.ఈ మేరకు గురువారం నాడు రోడ్డు భద్రతలో భాగంగా కోసిగిలో అధిక లోడు ప్రయానికులతో వెళ్లే ఆటో లపై రైడ్ నిర్వహించి నాలుగు ఆటోలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రయాణికులకు కూడా ఇలా వెళ్లడం వలన జరిగే ప్రమాధాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.. అలాగే ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత గురించి సూచనలు చెయ్యడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్టూడెంట్స్ ను వివిధ స్కూల్స్ కు తీసుకెళ్లే ఆటో వాళ్లకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలపి నట్లు రమేష్ రెడ్డి తెలిపారు.



ఇళ్లల్లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

# మట్కా రాసినా, ఆడినా కఠిన చర్యలు

## ఎస్షై రమేష్ రెడ్డి ..

**కోసిగి, నవంబర్ 6 :**
ఎవరైనా కానీ మట్కా రాసినా, ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని కోసిగి ఎస్సై రమేష్ రెడ్డి హెచ్చరించారు. గురువారం నాడు కోసిగి మండలం పరిధిలో గతంలో మట్కా వ్రాసే అలవాటు ఉన్న వ్యక్తులను తనిఖీ చెయ్యడం జరిగిందని. అలాగే రాసే అలవాటు ఉండే వ్యక్తులకు స్టేషన్ వద్దకు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.. ఎవరైనా మట్కా వ్రాసినా, అందులకు డబ్బులు కట్టినా, మట్కాను ప్రోత్సాహించిన వారు ఎంతటి వారైనా చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చినట్లు తెలిపారు మట్కా మహమ్మారి దూరంగా ఉంటూ కుటుంబాలను బాగాచూసుకొని పిల్లలను బాగచదివించుకోవాలని సూచించినట్లు తెలిపారు.

# తప్పిపోయిన ఐదేళ్ల చిన్నారిని అప్పగించిన పోలీసులు

**అనంతపురం రూరల్, నవంబర్ 6:**
ధర్మవరం పట్టణం కదిరిగేట్ కు చెందిన బాలం కీర్తి తన కూతురు అలేఖ్య (5 సం.,) ను వెంటబెట్టుకుని బర్త్ సర్టిఫికెట్ కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఈరోజు ఉదయం 7.30 గంటల సమయంలో పాపను మెయిన్ గేట్ దగ్గర ఇసుకలో వదిలేసి బయటకి టిఫిన్ కోసం వెళ్ళింది. తిరిగి వచ్చి చూడగా పాప కనబడలేదు. ఈమేరకు ఆమె పోలీసులకు పిర్యాదు చేసింది. టూటౌన్ సి.ఐ శ్రీకాంత్ వెంటనే స్పందించారు. సి.ఐ తో పాటు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి గాలించారు. చిన్నారి ఆచూకీ కనుక్కొని 3 గంటల వ్యవధిలో తల్లికి అప్పగించడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసింది. టూటౌన్ సి.ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులను జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూా% గారు అభినందించారు. సి.ఐ తో పాటు జిల్లా సర్వజన ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసుస్టేషన్ ఎస్సై సాకే త్రిలోక్ నాథ్ ఉన్నారు.



వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

## హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలు కాపాడుకోండి

### అట్లూరు ఎస్సై రామకృష్ణ

**అట్లూరు, నవంబర్ 6:**
ద్విచక్ర వాహనదారులు ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని అట్లూరు ఎస్సై రామకృష్ణ తెలిపారు. గురువారం బద్వేల్- కడప ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. పత్రాలు సరిగ్గా లేని వాహన డ్రైవర్లకు జరిమానాలు విధించారు.



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న నేతలు

## రైతులకు యూరియా పంపిణీ

**రామకుప్పం, నవంబర్ 6:**
మండలంలోని ఉన్సిగానిపల్లి పంచాయతీ రైతు సేవ కేంద్రంలో కూటమి నేతలు రైతులకు యూరియా పంపిణీ చేశారు. యూరియా కొరత అధికంగా ఉండడంతో రైతులు ఇబ్బందులు పడకుండా చొరవ తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు రామ్మూర్తి, జయశంకర్,మహేంద్ర నాయుడు ,రామలింగం, శంకరాచలం,బీరప్ప మంజునాథ్ ,సుబ్రహ్మణ్యం రాజప్ప ,రైతు సేవ కేందం సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకి టెస్టులో జిల్లా స్థాయికి ఎంపిక

**రామకుప్పం, నవంబర్ 6:**
మండల పరిధిలోని ఆనిగనూరు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు చెకుముకి టెస్టులో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఆదిశేషయ్య తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక్, ఉదయశ్రీ ,రమ్యశ్రీ, చెకముఖి టెస్టులో మొదటి స్థానాన్ని సాధించారన్నారు. విద్యార్థులకు జిల్లా ఎంపిక కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రామ్మూర్తి, ఎస్ఎంసి చైర్మన్ బీరప్ప, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



చెకుముఖి టెస్టులో ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు,నేతలు



## పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ సేవలు ప్రశంసనీయం

**విశాఖపట్నం, నవంబర్ 6 :**
విశాఖ పోర్టు ట్రస్ట్ ( అథారిటీ) కార్యదర్శిగా టి.వేణుగోపాల్ అందించిన సేవలు ప్రశంసనీయమని పోర్ట్ ట్రస్ట్ సలహా మండలి మాజీ సభ్యులు ..జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. పారాదీప్ డిప్యూటీ చైర్మన్ గా పదోన్నతి పొందిన వేణు గోపాల్ ను గురువారం గంట్ల శ్రీనుబాబు ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సత్కరించారు.. డి ఎల్ బి నుంచి పోర్ట్ లో విలీనమైన పలువురు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో వేణుగోపాల్ ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు.. అలాగే కాండ్లా పోర్ట్ లో కూడా అక్కడ కార్మికుల పెండింగ్ సమస్యలను గతంలో వేణుగోపాల్ సమర్ధవంతంగా పరిష్కరించారున్నారు. పోర్టు అభివృద్ధికి వేణుగోపాల్ శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. డిప్యూటీ చైర్మన్ గా పదోన్నతి పొంది పారదీప్ కు బదిలీపై వెళ్తున్న వేణు గోపాల్ ను ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు అభినందించారు.. భవిష్యత్తులో విశాఖ పోర్టు చైర్మన్ గా నియమితులు కావాలని ఆకాంక్షించారు.

## ఎస్.ఆర్.ఎంపై విచారణ కమిటీ

**అమరావతి, నవంబర్ 6 :**
ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీలో ఫూడ్ పాయిజన్ పట్ల విచారణ కమిటీని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో తెనాలి సబ్ కలెక్టర్, ఉన్నత విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఆహార తనిఖీ అధికారి, మంగళగిరి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారిని నియమించారు. ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ లో ఫూడ్ పాయిజన్ అంశాల పట్ల క్షుణ్ణంగా విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో ఆదేశించారు.

# 9న మంచూరు నూతన గృహప్రవేశం

### ముఖ్య అతిథులుగా హాజరుకానున్న రాజకీయ, సినీ ప్రముఖులు .. అట్టహాసంగా ఏర్పాట్లు..

**బద్వేల్ నవంబర్ 6:**
నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకుడిగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నూతనంగా నిర్మించిన గృహవ ఇంద్ర భవనంలా తలపిస్తోంది. ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ భవనాన్ని నిర్మించడంతో నూతన శోభ సంతరించుకుంది. ఈనెల 9వ తేదీన జరిగే నూతన గృహప్రవేశానికి అట్టహాసంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ గృహప్రవేశానికి పలువురు మంత్రులు, సినీ నటులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీబీ చైర్మన్లు, ఆప్కాబ్ చైర్మన్ సన్నిహితులు, నియోజకవర్గ ప్రజలు హాజరుకానున్నారు. బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీలో మంచూరు సూర్యనారాయణ రెడ్డి నూతన గృహం నిర్మించారు. గృహ ప్రవేశానికి హాజరుకావాలని ఇప్పటికే రాష్ట్ర మంత్రులు, సినీ నటుడు, నిర్మాత మాజీ రాజ్యసభ సభ్యులు మంచు





మోహన్ బాబు, ఎమ్మెల్సీలు శాసనసభ్యులు, 13 జిల్లాల డీసీసీ బ్యాంక్ చైర్మన్లు, రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్, రైల్వే కాంట్రాక్టర్లను అయన ప్రత్యేకంగా ఆహ్వానించారు. విందులో 60 రకాల వంటలు వడ్డించనున్నారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాలకు చెందిన 100 మంది నైపుణ్యం కలిగిన వంట మాస్టార్లను పిలిపించి రుచికరమైన శాకాహార వంటలు వండిస్తున్నారు. బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుతు, కార్యకర్తలు గృహప్రవేశానికి హాజరు కావాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం తనిఖీ

### రైతులకు అన్యాయం జరగనివ్వం.. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ..

**ఆదోని, నవంబర్ 6:**
ఆదోని మార్కెట్ యార్డ్ పరిధిలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) - ధారాశ్రీ ఫ్యాక్టరీ కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు ప్రక్రియలో, ముఖ్యంగా తేమ శాతం పరీక్షలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారంటూ ఫిర్యాదులు అందడంతో, రైతుల విజ్ఞప్తి మేరకు ఆయన ఈ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఆదూరి విజయ్ కృష్ణ రైతులు తెలిపిన పలు సమస్యలను సావధానంగా విని, వాటిని సీసీఐ అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి అన్యాయం



పత్తి కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయ్ కృష్ణ



పత్తి కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయ్ కృష్ణ

జరగకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని, తేమశాతం పరీక్షా యంత్రాలు సక్రమంగా పనిచేయాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థ సీసీఐ అని, రైతులు పడుతున్న ఇబ్బందులు తప్పక పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. "రైతు సంతోషమే ప్రభుత్వ లక్ష్యం, అదే మా కర్తవ్యం" అని ఆయన పేర్కొన్నారు. రైతులు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని సీసీఐ అధికారులతో మాట్లాడి పరిష్కరించే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. రైతు సంక్షేమం మరియు ప్రభుత్వ విధానాల సమన్వయం ద్వారా ఆదోనిలో పత్తి కొనుగోలు వ్యవస్థను పారదర్శకంగా మార్చే దిశగా చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. సీసీఐ అధికారులు ఎవరైనా పొరపాటు చేసినా, అక్రమాలకు పాల్పడినా, రైతులకు అన్యాయం చేసినా కేంద్ర స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా గౌరీ నోములు

### ఆడపడుచుల పండగ .. అమ్మవారికి హారతులు.. సీమ, కర్ణాటకలో సంప్రదాయ ఉత్సవం ..

**ఆదోని నవంబర్ 6:**
గౌరీ నోములు రాయలసీమ, కర్ణాటకలో సంప్రదాయ బద్దంగా జరుగుతున్న ఆడబిడ్డల పండగ. తెలంగాణలో బతుకమ్మ పండుగ ఎంత సంప్రదాయం కలిగి ఉందో అలాగే కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన ఆదోని డివిజన్ తో పాటు కర్ణాటక ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్న గడినాడు కర్ణాటక గ్రామాలతో పాటు రాయలసీమ ప్రాంతంలో గౌరమ్మ పండుగను ఘనంగా భక్తిశ్రద్దలతో నడుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. గౌరీ మాత జంగమస్వాముల ఇంటిలో మాత్రమే ఏర్పాటు చేయడం జరుగుతుంది. మిగిలిన ప్రజలు అమ్మవారికి చక్కెర హారతులతో హారతులను తీసుకొని చిన్న బాలికలతో పాటు, ఆడపడుచులు కూడా ముస్తాబయ్యి హారతులతో గుంపులు గుంపులుగా జంగమ్మ స్వాముల ఇంటిలో ఉన్న గౌరమ్మ వద్దకు వచ్చి హారతులు ఇచ్చి తిరిగి వెళ్ళడం జరుగుతుంది. గౌరీ నోములు జరుపుకున్న తర్వాత ఎర్రటి దారాలను చేతులకు కట్టుకోవడం ఒక ఆనవాయితీ సంప్రదాయంగా వస్తుంది. ముఖ్యంగా సీమ ప్రాంతాలలో ఈ పండుగను గౌరీ నోములు పేరుతో పెద్ద ఎత్తుగా జరుపుకుంటారు. కర్ణాటకలో ఈ పండుగను చాలా ఘనంగా జరుపుకోవడం కర్ణాటక అంతట



గౌరమ్మకు హారతులు ఇచ్చి ఊరేగింపుగా వస్తున్న మహిళలు, బాలికలు



జంగమ స్వాముల ఇంటిలో కూర్చున్న గౌరీదేవి

జరుగుతుంది. కర్ణాటక ఆంధ్ర సరిహద్దుల్లో ఉన్న గడినాడి కన్నడ ప్రాంతాలైన కౌతాళం, ఆదోని హ లహర్వి, హొలగుంద, చిప్పగిరి, ప్రాంతాలతో పాటు అనంతపురం జిల్లాలో ఉన్న తెలుగు సరిహద్దు గ్రామాలలో కూడా గడినాడు కన్నడులు ఈ పండుగను సంప్రదాయబద్దంగా ఎన్నో సంవత్సరాల నుండి జరుపుకోవడం ఆనవాయితీ. జంగమస్వాముల కులదేవత అయినటువంటి గౌరమ్మను ఇళ్లలో కూర్చోబెట్టి పూజల అనంతరం అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొని వెళ్లి గొప్పగా నిమజ్జన మహోత్సవాన్ని కూడా చాలా ఘనంగా నిర్వహిస్తారో. ఈ పండుగ మూడు రోజులు జరుగుతుంది. గౌరమ్మకు సమర్పించే చక్కెర హారతులను ఈ పండుగ కోసం వ్యాపారులు ప్రత్యేకంగా తయారు చేసే అమ్మడం జరుగుతుంది. చక్కెర హారతులతో పాటు పళ్లెంలో ఉంచుకొని హారతిని చూడముచ్చటగా అలంకరించుకున్న ఆడబిడ్డలు తీసుకుని వెళ్లి గౌరమ్మకు హారతి ఇవ్వడం పూజలు చేయడం ఆ తర్వాత వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఊరేగింపుగా వెళ్లడం కన్నుల పండుగగా ఉంటుంది. బతకమ్మ పండుగను తెలంగాణలో ఎలా ఆడబిడ్డలు చేసుకుంటారు. రాయలసీమ, కర్ణాటకప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున జరుపుకోవడం ఒక సంప్రదాయ పండుగ. అందువల్లనే గౌరమ్మ పండుగను ఆడపడుచులు బాలికలు ముస్తాబై నోములు నోచుకొని తమ భక్తి ప్రవర్తలను ఎన్నో సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఒక పండుగ అని చెప్పాలి. ఈ సంవత్సరం కూడా గౌరమ్మ నోముల పండుగ భక్తిశ్రద్ధలతో చేసుకోవడం ఒక విశేషం.



జంగమ స్వాముల ఇంటిలో కొలువుతీరిన గౌరమ్మకు హారతులు ఇవ్వడానికి వచ్చిన మహిళలు. దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

## బాపట్లలో 9న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేక సదస్సు

**అమరావతి, నవంబర్ 6 :**
ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో నవంబరు 9న ఉదయం గం.10-30లకు బాపట్ల ఎన్.జి.ఒ. హాల్లో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేక సదస్సు నిర్వహిస్తున్నట్లు కమిటి కో-కన్వీనర్లు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, కొరివి వినయకుమార్లు తెలిపారు. గురువారం బాపట్ల ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పి.పి.పి. విధానంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కార్పొరేట్ శక్తులకు అప్పజెబితే వైద్య విద్య ఖరీదు అవుతుందని పేదలకు వైద్యం అందుబాటులో ఉండదని, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలుకావని, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తారని పేర్కొన్నారు. గత 17 నెలలుగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో వేలాది కోట్ల విలువ జేసే భూములను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ, మరొకవైపు 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు అనుబంధ 10 ప్రభుత్వ ఆసుపత్రులకు కేవలం 5 వేల కోట్లు చెల్లించలేని దిన స్థితిలో ప్రభుత్వం ఉందని చెప్పటాన్ని ఎద్దేవా చేసారు. ఏడాదికి 9 లక్షల కోట్లు లాభాన్ని ఆర్జించే గూగుల్ సంస్థకు 22 వేల కోట్ల రాయితీలతో స్వాగతం పలికారని గుర్తు చేశారు.

## తుఫానుతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

### సిపిఐ నాయకులు..

**అట్లూరు, నవంబర్ 6:**
అట్లూరు మండలంలో తుఫానుతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ మేరకు మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సిపిఐ బద్వేల్ నియోజకవర్గం సహాయ కార్యదర్శి పివి రమణ మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలోని కాశినాయన మొదలుకొని అట్లూరు వరకు మొంథా తుఫాను వల్ల వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. వరి, మొక్కజొన్న, జొన్న, అరటి, దానిమ్మ సద్ద తోటలు, కూరగాయల పంటలు నీటి మునిగిపోయాయన్నారు. వర్షాల వల్ల రైతులకు కన్నీరు మాత్రమే మిగిలిందన్నారు. అధికారులు రైతులను పలకరించ లేదని, పంట నష్టాన్ని గుర్తించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. కూటమి ప్రభుత్వం అమరావతి, పోలవరం, గూగుల్ అంటోందే తప్ప నష్టపోయిన రైతాంగాన్ని కి నష్టపరిహారం చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల సహాయ కార్యదర్శి నిత్య పూజ వెంకటేశు, సుబ్బయ్య, బాబు, ఐలమ్మ కాలనీ శాఖ కార్యదర్శి చిన్న తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ..

**అట్లురు నవంబర్ 6:**
పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. ఎమ్మెల్యే నివాసంలో బుధవారం చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన అట్లూరు గ్రామానికి చెందిన దున్నుతుల ఎల్లారెడ్డికి రూ. 47,327 కొండూరు గ్రామానికి చెందిన బో విల్ల.చంద్రారెడ్డికి రూ.25,000 చెక్కులను అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాపుదిప్పు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది మంది పేదలకు వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు మాజీఎమ్మెల్యే విజయమ్మతెలిపారు. ఈ కార్యక్రమంలోబొవిల్ల. సుధాకర్ రెడ్డి,మేకల. కార్తీక్ రెడ్డి , పాలు చించిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ముద్దనూరు, నవంబర్ 6 :**
ప్రజలను సైబర్ తదితర చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా చేయడం ప్రతి పోలీస్ అధికారుల లక్ష్యం అని సీఐ దస్తగిరి, ఎస్సై మొయిద్దీన్ పేర్కొన్నారు. స్థానిక మేజర్ పంచాయతీలో మండల ప్రజల మోసాలకు లోను కాకుండా నేరాలకుపాల్పడకుండా ప్రతి అంశంపైఅవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా పాత



నేరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ దస్తగిరి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై మొయిద్దీన్

బస్టాండ్ సమీపంలోని ప్రజలకు, సీఐ దస్తగిరి,అలాగే ఎస్సై మొయిద్దీన్ ఇరాన్ టీ స్టాల్ సమీపంలో ఉన్న దుకాణ యజమానులకు ప్రజలకు వివిధ రకాల నేరాలకు పరోక్షంగా, ప్రత్యక్షంగా కానీ పాల్పడకుండా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సంబంధిత ప్రజలు పాల్గొన్నారు.

## 21న తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



**తిరుమల, నవంబర్ 6 :**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# సుబ్బానాయుడుకు నివాళులు

## మంత్రి లోకేష్, వేమిరెడ్డి దంపతులు ..

**నెల్లూరు, నవంబర్ 6 :**
దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. గురువారం దగదర్తికి చేరుకున్న ఆయనకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ల స్వాగతం పలికారు. దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుబ్బానాయుడు సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాలేపాటి కుటుంబంతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ లతో పాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మరియు టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


వెంకట సుబ్బానాయుడు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి లోకేష్


వెంకట సుబ్బానాయుడు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంత్రి లోకేష్

# వైభవంగా కార్తీకమాస లక్ష దీపోత్సవం

## గణపతి పూజ, గోపూజ.. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన శ్రీ పండరనాథ స్వామివార్ల ఆలయ నమూన.. శ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగం..


**నెల్లూరు, నవంబర్ 6:**
జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవం వైభవంగా ప్రారంభమైంది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని విఆర్‌సి మైదానంలో నిర్వహిస్తున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం గురువారం ఉదయం శివ నామస్మరణల మధ్య గణపతి పూజతో ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై గణపతి పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగం.శ్రీ పండరనాథ స్వామివార్ల ఆలయ నమూన ఆలయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష దీపోత్సవ కమిటి సభ్యులు మాట్లాడుతూ గత 9 ఏళ్లుగా కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామన్నారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామని వివరించారు. ఈ మూడు రోజులు దీపాలు వెలిగించి భగవంతుడి ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం, ఆకాశ దీపం,లక్ష దీపోత్సవ కార్యక్రమం, మహా శివునికి విశేష భస్మాభిషేకం, విశేష హారతులు ఉంటాయని వివరించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల సహకారంతో వి.పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7, 8 తేదీల్లో అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవంలో ప్రతి సంవత్సరం విష్ణువు,శివుడికి సంబంధించి ఒక్కొక్క ఆలయ నమూనాలను ఏర్పాటు చేస్తున్నామని, శ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగం. శ్రీ పండరనాథ స్వామివార్ల ఆలయ నమూనాలతో పాటు భారీ శివాపర్వతుల విగ్రహాన్ని ఎర్పాటు చేశామన్నారు. కార్తీక మాసంలో వ్రతాలు, నోములతోపాటు దీపారాధనకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ప్రజలందరికీ విష్ణువు, శివుడి ఆశీసులు అందాలన్న ఉద్దేశంతో ఈ లక్ష దీపోత్సవాన్ని ఇంత ఘనంగా చేపట్టామన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులతో కలిసి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టామని, భక్తులకు నూనె, వత్తులు, సహా దీపాలు ఇక్కడే అందిస్తామని వివరించారు.


కార్తీకమాస లక్ష దీపోత్సవం నిర్వహించిన దృశ్యం

# కోవూరు పోలీసు స్టేషన్ తనిఖీ

## ఎస్పీ డా.అజిత వేజెండ్ల..

**నెల్లూరు, నవంబర్ 6 :**
కోవూరు పోలీసు స్టేషన్‌ను ఎస్పీ డా.అజిత వేజెండ్ల తనిఖీ చేశారు. కోవూరు సర్కిల్ ఆఫీసు, పోలీసు స్టేషన్ చుట్టూ వున్న పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటి పచ్చదనం పెంచాలన్నారు. తదుపరి స్టేషన్ మ్యాప్, సీసీ కెమెరాలను పరిశీలిస్తూ స్టేషన్ పరిధిలో ఉన్న పరిస్థితులు, నేర ప్రాంతాలపై ఆరాతీశారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్, పాత నేరస్తులపై నిఘా పెంచాలి. క్రిమినల్ చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఆదివారం వారికి తప్పక కౌన్సెలింగ్ ఇవ్వాలి. ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకుంటూ, ఓపికగా ఉండాలి. ఫిర్యాదుదారులు వచ్చిన వెంటనే పలకరించి, వారి సమస్యను ఓపికగా విని, ధైర్యం నింపి, భరోసాకల్పించాలన్నారు. ఫిర్యాదుదారులను మన కుటుంబంలో ఒక సభ్యులుగా భావించి అక్కున చేర్చుకోవాలన్నారు. అంకిత భావంతో పని చేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలనిన్నారు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలన్నారు. .రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశాలు. హైవేపై ప్రమాదాలను తగ్గించాలన్నారు. సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు.


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల

# అపురూపం, అద్వితీయం, కార్తీక దీపోత్సవం

## శంఖనాదాలు, భక్తుల నినానాదాలతో ప్రతిధ్వనించిన విఆర్‌సి మైదానం.. ఆకాశదీప ప్రజ్వలనలో వేలాదిగా పాల్గొన్న భక్త జనం.. భక్తి ప్రవృత్తులతో కార్తీక దీపారాధన.. శ్రీ రామానంద భారతి స్వాముల వారిచే లింగోద్భవం..

**నెల్లూరు, నవంబర్ 6 :**
విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న కార్తీక మాస లక్షద్వీపోత్సవ కార్యక్రమంలో ఆకాశదీప ప్రజ్వలనతో తొలి ఘట్టం


లింగోద్భవ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం


పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు

ప్రారంభమైంది. శంఖనాధాల మధ్య, భక్తుల హరిహర నామ స్మరణల మధ్య ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి దంపతులు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గార్ల సమక్షంలో శ్రీ రామానంద భారతి స్వాముల వారిచే లింగోద్భవం కార్యక్రమం కన్నులపండగగా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్త జనం ఆకాశ దీపాన్ని ప్రత్యక్షంగా వీక్షించి తరించారు. శ్రీ పండరీనాథ స్వామివార్ల ఆలయాన్ని ప్రారంభించిన అనంతరంశ్రీ నాగేశ్వర జ్యోతిర్లింగానికి అభిషేకం చేశారు. అనంతరం భక్తులు వేలాదిగా ఏర్పాటు చేసిన కార్తీక దీపాలను వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, శ్రీశైలం ఆలయ పాలకమండలి ప్రత్యేక ఆహ్వానితులు వేమిరెడ్డి కోటారెడ్డి, రూరల్ ఎమ్మెల్యే సతీమణి కోటంరెడ్డి సుజాతమ్మ, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మణ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ తనిఖీ

## సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి శోభారాణి ..

**నెల్లూరు, నవంబర్ 6:**
బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌ను ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి శోభారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై అల్పాహారం చేశారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి వార్డెన్ నాగరాజును


విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తున్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి శోభారాణి


విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తున్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి శోభారాణి

అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని మూడు ప్రభుత్వ హాస్టల్లను మరమ్మత్తులు చేసిన తర్వాత కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో ఉన్న ఎస్సీ హాస్టల్లలో 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. త్వరలోనే ప్రత్యేక ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి పదవ తరగతి పరీక్షలు రాసే విధానాలపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందని వెల్లడించారు. హాస్టల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తుంటామన్నారు.

# పిఎంఎస్ఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

## మాజీ సైనికుల పిల్లలకు ఆర్థిక సాయం .. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ..

**నెల్లూరు, నవంబర్ 6 :**
మాజీ సైనికులు, మాజీ కోస్ట్ గార్డ్ సిబ్బంది మరియు వారి వితంతువుల పిల్లలకు ఉన్నత వృత్తి విద్య కోసం ఆర్థిక సహాయం అందించే ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ పథకం ( పి ఎం ఎస్ ఎస్ )ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. గురువారం జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. హరికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా సైనిక్ బోర్డు సభ్యులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సైనిక్ బోర్డు చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించే మాజీ సైనికుల పిల్లలకు ప్రధానమంత్రి స్కాలర్షిప్ పథకం ( పి ఎం ఎస్ ఎస్ )లో భాగంగా బాలురకు నెలకు రూ. 2,500,


జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన దృశ్యం


కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న దృశ్యం

బాలికలకు రూ.3,000 అందిస్తారన్నారు. ఇందులో నమోదు చేసుకునేందుకు వారికి అవగాహన కలిగించాలన్నారు. నవంబర్ 30 లోపు దరఖాస్తు చేసుకోవలసి ఉందన్నారు. అదేవిధంగా కేంద్రీయ సైనిక్ బోర్డు,రాష్ట్రీయ సైనిక్ బోర్డు ల ద్వారా అందించే సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్క మాజీ సైనిక కుటుంబాలకు అందేవిధంగా చర్యలను తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలోని సీతారామ పురానికి చెందిన జమ్మూ కాశ్మీర్ లోని లైన్ అఫ్ కంట్రోల్ లో మరణించిన మండ్ల ప్రసాద్ కి సంబంధించిన ఎక్స్ గ్రేషియా, వారి కుటుంబ సభ్యుల కారుణ్య నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను త్వరితగతిన అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ ను కలసిన వారిలో జిల్లా సైనిక్ బోర్డు సభ్యులు మాజీ వింగ్ కామాండర్ వల్లూరు శ్యాం ప్రసాద్, మాజీ హవాల్దార్ కారేటి కళాధర్, కార్యదర్శి మరియు జిల్లా సైనిక సంక్షేమ అధికారి హరికృష్ణ మాజీ సైనిక అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గద్దం రత్నయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

# బుచ్చి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు

## అఫీసులకు తాళాలు వేసిన డాక్యుమెంట్ రైటర్లు ..

**నెల్లూరు, నవంబర్ 6 :**
జిల్లావ్యాప్తంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఏసీబీ అధికారులు వచ్చారు అనే వార్త స్థానికంగా హల్‌చల్ చేసింది. దీంతో కార్యాలయం చుట్టుపక్కల ఉన్న





మూతబడిన డాక్యుమెంట్ రైటర్ల దుకాణాలు

డాక్యుమెంట్ రైటర్లు తమ కార్యాలయాలకు తాళాలు వేసుకొనివెళ్లారు. ఈ విషయంపై బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్టర్‌ను వివరణ కోరగా ఏసీబీ అధికారులు తమ కార్యాలయానికి రాలేదని, స్వంత పని నిమిత్తం విజిలెన్స్ అధికారులు వచ్చి వెళ్లారని అన్నార. ఏది ఏమైనా ఏసీబీ అధికారులు రాకముందే డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాలకు తాళాలు వేసి వెళ్లడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ అధికారులు బుచ్చిరెడ్డిపాలెం సబ్ రిజిస్టర్ కార్యాలయంపై దృష్టి సారించి మూకుమ్మడిగా దాడులు నిర్వహిస్తే సబ్ రిజిస్టర్ కార్యాలయ బండారం బయటపడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.


కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు

# 18వ వార్డులో కాలనీలో కోటి సంతకాల సేకరణ

## వైసీపీ మహిళా అధ్యక్షురాలు మోర్ల జయంతి..

**నెల్లూరు, నవంబర్ 6:**
ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుచ్చిరెడ్డిపాలెంలోని 18 వ వార్డు సుహాసిని నగర్ కాలనీలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. 18వ వార్డు కౌన్సిలర్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మోర్ల జయంతి ఆధ్వర్యంలో సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మోర్ల భరత్ కుమార్, పుచ్చకట్ల పెంచలయ్య( బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ),కృష్ణ నరేష్ , షేక్ బాదుల్లా, లక్కాకుల ప్రసాద్ ,చుక్క హరే రామ్ ఇండ్ల రాజా ,ఇండ్ల మహేంద్ర అద్దూరి చిన్న వెంకయ్య,అద్దూరి పెద్ద వెంకయ్య,మంచాల పవన్ ,షేక్ బాషా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


కోటి సంతకాలు సేకరిస్తున్న వైకాపా నేతలు



# నేడు మంత్రి ఆనం రాక

**నెల్లూరు, నవంబర్ 6:**
రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నెల్లూరుకు చేరుకుంటారు. రాత్రి 7 గంటలకు నెల్లూరు విఆర్సి మైదానంలో నిర్వహిస్తున్న కార్తీక లక్ష దీపోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొంటారు. ఈనెల 8వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో డిఆర్సి సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4.15 గంటలకు కొండ బిట్రగుంట లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని మంత్రి దర్శించుకుంటారు. అనంతరం ఆలయ పరిపాలన భవనం (ధ్యానమందిరం, రథశాల) నిర్మాణానికి శంకుస్థాపన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శంకుస్థాపన చేస్తారు.

# గూడూరు రోడ్లపై మూగజీవాల సంచారం

## ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు.. కమిషనర్ ఆదేశాలు లెక్కచేయని యజమానులు ..

**గూడూరు, నవంబర్ 6:**
గూడూరు నగరంలో నడిబొడ్డుపై గోవులు సంచరిస్తున్నాయి దీంతో ప్రజలు వాహనదారులు విద్యార్థులు పలువురు ఇక్కట్లకు గురికావడమే కాకుండా ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుంది . గోవుల యజమానులు గోవుల నుంచి ఆదాయం వెతుక్కుంటున్నారు గాని వాటిని సంరక్షించడం మేత విషయంలో కూడా పట్టించుకోని విధంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. గోవులకు ప్రత్యేకంగా వసతి కల్పించాల్సి ఉండగా ఆ విషయాన్ని గోవుల యజమానులు గోవులను రోడ్ల మీదకి వదిలేస్తున్నారు. మరి రోడ్లపై సంచరిస్తున్న గోవుల విషయం గూడూరు నగర కమీషనర్ దృష్టికి వెళ్లగా ఆయన వెంటనే స్పందించి ఆదేశాలు జారీ చేసి మైక్ ద్వారా ప్రచారం చేయించారు. అయినా కమిషనర్ ఆదేశాలు తుంగలో తొక్కి గోవుల యజమానులు నిర్లక్ష్య ధోరణితో గోవుల పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం లేదు. ఇకనైనా గోవుల యజమానులు వాటిని రోడ్లమీద సంచరిస్తున్న గోవులను వారి ఇళ్లకు తీసుకొని వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు అలా కానీ పక్షంలో నగర కమిషనర్ శ్రద్ధ వహించి రోడ్లపై సంచరిస్తున్న గోవుల నివారణకు గోవుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



నడిరోడ్డుపై సంచరిస్తున్న గోవులు

# అఖండ 2 పై ఆసక్తికర పోస్టు



మూవీలో శంకర్ మహదేవ్, కైలాశ్ ఖేర్ పాటలు తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ , బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమైపోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.

# దుల్కర్ కాంతామూవీ ట్రైలర్




మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ , దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. సముద్రఖని కీలక పాత్రలో నటిస్తున్నాడు. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. 'ఊదిపడేయ డానికి నేను మట్టిని కాదు.. పర్వతాన్ని..' అంటూ దుల్కర్ చెప్పే

# తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన మోనాలిసా

తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన కుంభమేళా మోనాలిసా

సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది.ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.



# ఎస్,ఎస్,ఎంబి 29పై వీడిన ఉత్కంఠ




15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించ నున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.

........................................................

........................................................

# బాక్సాఫీస్ అన్నది మీడియా సృష్టి



ఏ సినిమాకు ఏదీ పోటీ కాదన్న అడవి శేష్

బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్: ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.